

# రైల్లో మిసెస్ కైలాసం

మధ్యాహ్నం మూడు గంటల ఁండి
కుండపోతగా వర్షం కురు ంది.
బయట కాలు పెట్టాలంటే భయంగా ంది.
చల్లటి ఈదురుగాలి వెముకల్ని ొరికే
స్తుంది. ఎలాగో సగం తడిచి ై లు
స్టేషను చేరుకున్నాను. ఐంటి ండు
గంటలు లేటు అని తెలిపి మహా ోపం
వచ్చింది. ఎవరి మీదో తెలియదు. ల్వే

వాళ్ళను కాసేపు, మొత్తం ప్రభుత్వాన్ని మరికొంతసేపు తిట్టుకుంటూ వెయిటింగ్ రూంలో కూర్చున్నాను.

చాలా చిరాగ్గా వుంది. బద్ధకంగా వుంది. హాయిగా, వెచ్చగా దుప్పటి కప్పుకుని నిద్ర పోవాలని వుంది. కాని అటువంటి అదృష్టం నాకు లేనందున నా మీద నాకే విసుగనిపించింది. ప్రయాణం

చెయ్యక తప్పదు. తెల్లవారి పదిన్నరకల్లా ఇంటర్వ్యూకు హాజరు కావాలి. ఎన్ని ఇంటర్వ్యూలకు హాజరు కాలేదు ఈ ఐదు సంవత్సరాల్లో? అదో ఫార్స్. ఉద్యోగం ముందే ఎవరికి యివ్వాలో నిర్ణయం జరిగిపోతుంది. ఈ ఇంటర్వ్యూలంతా ఓ తంతు. ప్రశ్నలు వేస్తారేగాని సరిగ్గా సమాధానాలు కూడా వినరు.

"ఇంగ్లీషువాడు ఉండ దేశం ఎట్లా ఉండేది? ఈ నిరుద్యోగ సమస్యా ఆకలి చావులూ ఆ జుల్లో ఎప్పుడైనా విన్నామా? ప్రతివాడూ వళ్ళొంచి పని చేసేవాడె. నల్ల ‌ కు చెబితే నల్లవాడు వింటాడా? తెలవాడి పద్ధతే వేరు. ఆ రోజుల్లో నల్లబ కు వుందా? నల్ల కరెన్సీ వుందా?"

వాసిరెడ్డి సీతాదేవి

రైలు కూత వినిపించి ఉలిక్కిపడి ఆలోచనలనుంచి బయటపడ్డాను. ప్లాట్ ఫారం మీద కోలాహలం ఎక్కువయింది. నా సామాను తీసుకుని, కూలీ, హైదర బాద్ కంపార్టుమెంటు వయిపుకు పరి గెత్తుతున్నాడు. పరుగులాంటి నడకతో అతన్ని అనుసరించాను. కళ్ళు సామాన మీదే వున్నాయ్. ఒకరిద్దర్ని డీ కొని క్షమ పణ చెప్పుకుని ముందుకు వెళ్ళాను. కూ కన్పించలేదు. నాకు గాబరా వేసింది హైదరాబాద్ కంపార్టుమెంటు కన్పిం గానే ప్రాణం లేచి వచ్చింది. పెద్ద తొక్కిసలాటలేదు. కాని జనం బాగా తోసుకుంటున్నారు. ఎలాగో వీలు చేసుకు డోర్ దగ్గరి రాడ్ పట్టుకుని, ఒక కా ఫుట్ బోర్డు మీద వేసి రెండో కా ఎత్తానో లేదో, ముక్కుకు ఎవరిదో మో చెయ్యి పొడుచుకుని కళ్ళ ముందు రం రంగుల నక్షత్రాలు గిర్రున తిరిగాయి ఆంత బాధలోను ఒక చెవ్వు నుంచి తప కున్న కళ్ళజోడు పడిపోకుండా పట్టు న్నాను. అదృష్టంకొద్దీ అది కింద ప లేదు. అసలే ఈసారైనా ఉద్యోగ వస్తుందో లేదోనని బెంగగా వుంది. చిన్న ప్పటినుంచి అలవాటైన కళ్ళజోడు లే పోతే నా మొహం ఎలా వుంటుం ఊహించు కోవటానికి నాకే భయం వుంటోంది. ఇంటర్వ్యూకు కళ్ళు చికిలిస్త వెళితే ఏం బాగుంటుంది? కుడికా కంపార్టుమెంటులో పెట్టానో లేదో, వీపు ఏదో గట్టిగా తగిలింది. ఒక్కసారి రైలుకు రెక్కలొచ్చి ఎగిరిపోతున్నట్టు దాని రెక్కలు పట్టుకుని నేను వేలా తున్నట్టూ అనిపించింది. విచ్చిపోతు ట్టున్న నాడుల్ని కూడదీసుకుని నిలదొక్కు కున్నాను.

ఓ యువతి నన్ను తోసుకుంటి ముందు కంపార్టుమెంటులోకి వెళ్ళిం ఆమె చేతిలో చిన్న పెట్టె వుంది. వీపుకు తగిలిందేదో వెంటనే అ అయింది. అమాంతం ఆమెను సవి మింగి జీర్ణించుకోవాలనిపించింది. క వెంటనే నాకు నా సామాను సం జ్ఞాపకం వచ్చింది. ముందుకు రెండు అ గులు వేశానో లేదో నా సామాను తెచ్చి కూలీ కల్పించి, సామాను సర్దిన చోటు చూపించాడు. కూలీకి డబ్బులిచ్చి ఇరుగ్గా వున్న థర్డుక్లాసు బర్తుమీద ఇద్దరు ముసలి వాళ్ళ మధ్య ఇరుక్కుని కూర్చున్నాను.

"సరిగ్గా కూర్చో!"

నేను చివ్వున తలెత్తి ఎదురు బెర్తు మీద సరిగ్గా నా కెదురుగా కూర్చున్న ఆమెను చూశాను. ఆవిడే! ఎడం కాలు మీద కుడికాలు క్రాసుగా వేసుకుని, మేము ఇద్దరం కూర్చున్న సీటులో ఒక్కర్తే కూచుని పైగా పక్కావిడ్ని జరగమంటు న్నది. ఆవిడ అన్న తీరూ, ఆ వేష భాషలూ, ఆ దర్పం చూసి, పాపం ఆమెకు కుడి పక్కన కూర్చున్న పల్లెపడుచు భయపడి మరీ ముడుచుకుని కూర్చుంది. ఎడం వైపు ఎవరూ లేరు. కిటికీ పక్కగా బాగా స్థలాన్ని ఆక్రమించుకుని కూర్చున్న ఆ యువతిని నేను పైనుంచి కిందకు చూశాను.

అసలు వయసు ఎంతో చెప్పడం కష్టమే. గిట్టని వాళ్ళయితే నలభై దాటాయి అనొచ్చు. కాని నాకు మాత్రం 30-35 కు మధ్య వుంటుందనిపించింది. వేషం మాత్రం యిరవై ఐదులోపు వయస్సు గల నవయువతిలా వేసుకుంది.

ఇంతలో నల్లగా పోత పోసిన విగ్ర హంలా వున్న ఓ కార్మిక యువతి మాసిన చీరతో వచ్చి నిల్చుంది. ఇద్దరు కూర్చునే చోటును ఆక్రమించుకుని కూర్చున్న ఆమెను కొంచెం జరగమని అడిగింది. ఆమె తనను కానట్టు నిర్లక్ష్యంగా ముఖం తిప్పుకుని కిటికీలో నుంచి బయటకు చూస్తూ కూర్చుంది.

"ఏవమ్మోయ్! నీకే చెప్పేది అసంట జరుగు" అంటూ దాదాపు ఆమె ఒళ్ళో కూర్చున్నట్టే కూర్చుంది జబర్దస్తీగా. ఆవిడ ముందు ఉలిక్కిపడి, ముఖం చిట్లిం చుకుని జరిగి కూర్చుని ఆ స్త్రీని కొరకొరా పైనుంచి కిందకు చూడసాగింది.

కొంగా, సన్యాసి కథ గుర్తొచ్చి నాకు నవ్వొచ్చింది.

"అనాగరిక జంతువులు. మురికి మను షులు" అంది దురుసుగా ఆమె.

"ఏటమ్మోయ్, మహా పేలుతున్నావ్!" ఆ స్త్రీ మళ్ళీ నోరెత్తు తంతాను అన్నట్టు అన్నది. దాంతో ఆవిడ బిక్కచచ్చిపోయి నా వంక చూసింది కోపంగా.

"అదేమిటి? మధ్యలో నేనేం చేశాను?' అనాలనిపించింది. వస్తున్న నవ్వును పెద వుల మధ్య బంధించి ఆమె ముఖంలోకి చూశాను. ఆమె నన్ను ఆపాదమస్తకం ఆవరించకుండానే నా పేగులు లెక్క పెట్టేలా చూస్తుంది. కాని నేను ఆవలిం చినా ఆవిడ నా పేగులు లెక్కపెట్టలేదని ఆవిడ ముఖమే చెబుతోంది.

ఇంకా నొప్పి పెడుతున్న ముక్కూ, వీపూ, రైలు ఎక్కేప్పుడు ఆవిడ చూపిన సభ్యత, నాగరికతల్ని గుర్తు చేశాయి.

ఆవిడ తన సీట్లో ఇబ్బందిగా కది లింది. ముఖం గంభీరంగా పెట్టి, తను అసలు థర్డుక్లాసులో ప్రయాణం చెయ్య వలసిన వ్యక్తి కాదన్నట్టు కూర్చుంది.

నేను చూసీ చూడనట్టు ఆమెను గమ నిస్తున్నాను. ఆవిడ హ్యాండ్ బాగ్ తెరిచి పెన్, డైరీ బయటకు తీసి ఏదో నోట్ చేసుకుని మళ్ళీ బ్యాగ్ లోపెట్టి, నాకేసి చూసింది. అదంతా నేను చూడాలనీ, తను మామూలు మనిషి కాదని నిరూపించుకో వాలనీ, పడే అవస్థ అని ఇట్టే అర్థం అయింది నాకు. అందుకే ఆమెను చూడ నట్టే, ఎదురుగా కూర్చున్న అందరిలో ఆమెకు నాతో మాట్లాడాలని వుంది. తనను పరిచయం చేసుకోవాలని వుంది. తను ఈ థర్డు క్లాసు మనిషి కాదని నా ముందు నిరూపించుకోవాలని వుంది. నేనే ముందు ఆమెను పలకరించాలని కూడా వుంది. కొందరి భావాలు యిట్టే తెలిసిపోతాయి వాళ్ళు చెప్పకుండానే. వాళ్ళ ప్రతి కదలికా వాళ్ళను పరిచయం చేస్తాయి. నేను అవ తల మనిషి ఆవలించకుండానే పేగులు లెక్కపెట్టగలనని ఆమెకు తెలియదు పాపం. అందుకే నేను మరీ బెట్టుగా, నిర్లక్ష్యంగా కూర్చున్నాను.

"ఎందాకా వెళుతున్నావ్?" సన్నాయి నొక్కులు నొక్కుతూ వినిపించింది.

ఆ ఏకవచన ప్రయోగానికి ఉలిక్కి

పడ్డాను. మళ్ళీ నన్ను కాదేమోలే అనుకున్నాను.

"నిన్నే అడుగుతూంట!"

నాకు వళ్ళు మండిపోయింది. ఆవిడ కంఠంలో అహంకారం. ముఖంలో గర్వం చూస్తూ వుంటే ఆవిడ సంగతేమిటో తెలుసుకోవాలని పించింది.

"హైదరాబాద్: నువ్వు?" అన్నాను అంతకంటే గట్టిగా ఒక్కొక్క శబ్దాన్నే నొక్కుతూ.

ఆవిడకు మాత్రం నా ఏకవచన ప్రయోగము బాగానే గుచ్చుకుంది నేను అనుకున్నట్టే.

"హైదరాబాద్." అంది ముఖం కొంచెం పక్కకు తిప్పుకుని. నేను కూడా హైదరాబాద్ నువ్వు రావడం ఏమిటి అన్నట్టుంది ఆవిడ ధోరణి.

"హైదరాబాద్‌లో ఏం చేస్తున్నావ్?" సాగదీసింది.

"ఇంటర్వ్యూకు వెళుతున్నాను" అనబోయి "పని చేస్తున్నాను!" అన్నాను మరికొంచెం రాగయుక్తంగా.

ఆ తర్వాత అడగబోయే ప్రశ్న ఏమిటో నాకు తెలుసు. అందుకే ఆ అవకాశం ఇవ్వకుండానే "నువ్వేం చేస్తున్నావు?" అన్నాను.

నేనేదో అడగరాని ప్రశ్న అడిగినట్టు సీట్లో కదిలి. ఠీవిగా కూర్చుని, వ...గింపుగా చూసింది.

"నేనేమీ చెయ్యను. చెయ్యాల్సిన అవసరం నాకు లేదు." అన్నది పోట్లాటకు సిద్ధంగా వున్న ధోరణిలో.

ఉద్యోగం చెయ్యటం, స్వతంత్రంగా జీవించడం హేయమైనట్టూ, ఆ అవసరం ఏర్పడటం మహా పాపం అన్నట్టూ చాలా మంది మాట్లాడతారు.

"ఏమో? ఎందుకు అవసరం లేదో?" అన్నాను వ్యంగ్యంగా.

"ఎందుకేమిటి? మాది చాలా పెద్ద కుటుంబం. మా నాన్నగారు చాలా గొప్ప




వారు. ఎం. పి." అంది తడుముకోకుండా.

పనిచేసే వాళ్ళంతా తక్కువ కుటుంబాల వాళ్ళయినట్టూ, బీదతనం అపరాధం అన్నట్టూ వున్న ఆమె ధోరణికి నాకు వళ్ళు మండి పోయింది. ఆమెకు ఒక పాఠం నేర్పించకుండా వదలకూడదని పించింది.

"మీ నాన్నగారి పేరేమిటి?" ఆమె కళ్ళలోకి సూటిగా చూశాను.

"రామానుజం!"

"ఆ పేరుగల వాళ్లెవరూ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎం. పి. లేరే?"

ఆమె కొంచెం యిబ్బందిగా కదిలి సర్దుకుంది.

"రిటైర్ అయారు."

నేను నోరు తెరుచుకు చూశాను. "ఎం. పి. గా రిటైర్ కావడం ఏమిటి?" అన్నాను. ఆవిడ తన పొరపాటు గ్రహించి ముఖం ముడుచుకుంది.

"అంటే ఎక్స్ ఎం. పి. అనా మీ ఉద్దేశ్యం?"

ఆవిడ అనుకోకుండా పకపక నవ్వింది. నేను విస్తుబోయి చూశాను. ఇందులో అంతగా నవ్వాల్సిన విషయం ఏముందో నాకు బోధపడలేదు.

"సరదాగా మా నాన్నగార్ని రిటైర్డ్ ఎం. పి. అని ఎగతాళి చేస్తాను. పొరపాటున అదే మాట అనేశాను." అన్నది. తన తెలివికి తనే మరోసారి పగలబడి నవ్వింది.

నేను కళ్ళప్పగించి చూస్తూ వుండి పోయాను ఏమనాలో తోచక.

"ఏం పని చేస్తున్నావ్?" ధీమాగా అడిగింది కాలుమీద కాలు వేసుకుంటూ.

"ఆఫీసు సూపరింటెండెంట్?"

"జీతం ఎంత వస్తుంది?"

"ఆరు వందలు." తడుముకోకుండా అనేశాను.

నా సమాధానం ఆమెకు కొరడాదెబ్బలా తగిలినట్టుంది. ముఖంలో ఏదో బాధ. కళ్ళలో ఈర్ష్య. నా మందు పని చేస్తోంది. అంతటితో ఆమెను వదలదల్చుకోలేదు.

"మా నాన్నగారు కూడా చాలా చాలా గొప్పవారు. మంత్రి పదవి చేసి వదిలేశారు. నాకీ ఉద్యోగం అక్కర్లేదు. ఏదో సరదాగా చేస్తున్నాను" అన్నాను ఆమెను రెచ్చగొడుతూ.

"మంత్రి పదవా? ఎప్పుడు? ఎక్కడ?" కోపంగా అడిగింది.

"మీ నాన్నగారు ఎం. పి. గా చేసి

నప్పుడే, ఆయన వున్న చోటే'' అన్నాన ముసి ముసిగా నవ్వుతూ.

ఆమె ముఖం తెల్ల కాగితంలా మారింఁ ఓ క్షణం.

"నీకు పెళ్ళయిందా?'' మాట మార్చ టానికి అడిగిందనుకున్నాను.

"కా లే దు.... కాదు.... చేసుకోలేదు.' అన్నాను.

''మా ఆయన కలెక్టర్!'' ఇప్పుడ చెప్పు ఏం చెబుతావో అన్నట్టు వుంఁ కంఠం.

పెళ్ళి చేసుకోలేదని చెప్పేసినందుఁ విచారించాను. లేకపోతే "మా ఆయ సెక్రెటరీ అనో, రెవెన్యూ బోర్డు మెంబఁ అనో చెప్పి వుండేదాన్ని.''

"బిల్లు కలెక్టరా?'' అడగాలనిపించింది కాని అంత అసభ్యంగా ప్రవర్తించలేఁ మానుకున్నాను.

మరోసారి ఆమెను పై నుంచి కిందఁ చూశాను. పత్తర్ ఘట్టీలో దొరికే చౌ. కారు సిల్క్ చీరా, లాడ్ బజార్‌లో అమ్మే పూసల దండా, చేతికి మట్టి గాజులూ...

"నాకు సింపుల్‌గా వుండటం యిష్టం!' అన్నది నా భావాలను గ్రహించి.

"కాలాంతకురాలే!'' అనుకున్నాను.

"అదేమిటి కలెక్టర్ భార్య మరీ యింఁ చౌకబారు వేషంలో వుండటం. అబ్బే నీ హోదాకు బొత్తిగా అతకటం లేదు. పైగ ఈ థర్డ్ క్లాసు ప్రయాణం.''

ఆమె ముఖం నల్లబడింది.

"ఫస్టు క్లాస్ టికెట్ దొరకలేదు. మ వారు వెంటనే బయలుదేరమని టెలిగ్రా. యిస్తే బయలుదేరాను. మాకు విజయ వాడలో పెద్ద బంగళా వుంది'' అన్న. మాట మారుస్తూ.

"మాకూ వున్నాయ్ రెండు'' అనేశాన అతి తేలిగ్గా.

"ఎక్కడ?....'' కోపంతో బుసఁ కొడుతూ అడిగింది.

"అక్కడే. మీ బంగళా పక్కనే. నీ బంగళాకు ఇరుప్రక్కల వున్న ఆ రెండు పెద్ద పెద్ద బంగళాలు ఎవరివనుకున్నావ్? మావే!'' అన్నాను తన్నుకొస్తున్న నవ్వును బలవంతంగా ఆపుకుంటూ.

"నేను చెప్పిందంతా అబద్దం అను కుంటున్నావా?....'' అంది జీరపోయిన కంఠంతో.

"అబ్బే! నిజమే అనుకున్నాను.... అందుకే నేనూ నిజమే చెప్పాను.'' అన్నాను ఆమె కళ్ళలోకి నిరసనగా చూస్తూ.

ఆమె గిర్రున ముఖం తిప్పుకున్నది. కిటికీ బయటకు తల పెట్టి, ప్రకృతి సౌంద ర్యాన్ని కారుచీకట్లో తిలకిస్తోంది.

ఈ భార్యలు....తమ భర్తల గొప్ప తనాన్నీ, హోదానూ యిలా రైళ్ళలో, బస్సుల్లో, కన్పించిన వాళ్ళందరి ముందూ పనికట్టుకుని చాటుకుంటూ ఎందుకు తిరుగు తారో నాకు అర్థంకాదు. వీరికి ప్రత్యేకమైన వ్యక్తిత్వాలంటూ వుండవా? లేక ఇంకా కలల్లోనే బతుకుతూ, వాస్తవ జీవితంలో వాటికి సమన్వయం కుదరక తలకిందు లవుతూ అందరి ముందు అబద్ధాలు చెప్పు కుంటూ, అంతరాత్మను జోకొట్టుకుం టారా? అందుకే ఈ రకం వాళ్ళంతా నాకు పొట్ల పాదులూ, కాకర తీగల్లా కన్పి స్తారు. అందుబాటులో వున్న ఏ ముళ్ళ కంచెకో అల్లుకొని, తర్వాత మారాకు తొడిగేందుకైనా వీలు చిక్కక లోలోపల కునారిల్లుతూ వుంటారు.

"అబ్బా!'' అంటూ ఒక్కసారిగా ఆవిడ తల లోపలకు తీసుకుంది. కన్ను నులుపుకోసాగింది. కంటిలో రైలు బొగ్గు పడివుంటుంది, చెప్పొద్దూ నాకు నిజంగానే ఆవిడ మీద జాలివేసింది.

"అయ్యో బొగ్గు పడినట్టుంది.''అనుకో కుండానే అనేశాను.

ఆవిడ సమాధానం చెప్పలేదు. కన్ను నలుపుకుంటూ కూర్చుంది.

"అలా నలపకండి!'' అంటూ నేను లేచి ఆమె దగ్గరకెళ్ళి కన్ను ఊదాను.

కొంత సేపటికి బాధ తగ్గినట్టు ఆమె కన్ను తెరిచింది. కన్ను ఎర్రగా ఉంది. ఆ నల్లటి ముఖంలో ఒక ఎర్రకన్నూ, ఒక తెల్లకన్ను, ఫన్నీగా కన్పించింది. ఆమె కొంచెం రిలీఫ్‌గా వెనక్కు వాలి ఆవలిం చింది.

పాపం! చాలా బాధ పెట్టానేమో! కొంచెం మలాం పట్టీవేద్దాం. అను కున్నాను.

"మీ పేరు తెలుసుకోవచ్చునా?'' మర్యాద ఉట్టిపడే కంఠంతో అడిగాను.

ఆవిడ చివ్వున తలెత్తి చూసింది. ఓ క్షణం ఆశ్చర్యంగా నా ముఖంలోకి చూసింది.

"మిసెస్ కైలాసంగారు.'' అన్నది ఆ ప్రశ్నకోసమే ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న దానిలాగ.

"అరె!మిసెస్ కైలాసంగారు మీరేనా? సారీ! మీ పేరు తెలియక ఏవేవో వాగే శాను. మీ గురించి చాలా విన్నాను.''

ఆమె కళ్ళు....కాదు తెల్లగావున్నకన్ను మాత్రం తళుక్కుమన్నది.

"గారు గారు! ఏమిటి!'' కులాసాగా అంటూ పక పకా నవ్వింది.

"మీ పేరు మిసెస్ కైలాసంగారుఅని చెప్పారు గదండీ! మీ అంతటి వ్యక్తిని కేవలం పేరుతో ఎలా పిలవగలను చెప్పండి. అందుకే మర్యాదగా మరోగారు చేర్చాను.'' అన్నాను వినయం నటిస్తూ.

"బలేదానివే!'' ఆప్యాయంగా చూస్తూ, ముద్దుగా అన్నది.

స్టేషన్ వచ్చింది. బండి ఆగింది. టీ కుర్రాణ్ణి పిల్చి రెండు గ్లాసులు అందుకుంది. ఒకటి నాకు అందించబోయింది.

"వద్దండీ!'' అన్నాను చెయ్యి చాప కుండానే.

"పర్వాలేదు. తీసుకో!''

"రాత్రిపూట టీ త్రాగితే నిద్రరాదు.''

"మంచిదేగా? ఈ తొక్కిసలాటలో నిద్ర వచ్చినా ఎక్కడ పడుకుంటాం? కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ హైదరా

బాద్ చేరుకోవచ్చు." అంది బలవంతం గ్లాసు నా చేతికిస్తూ.

ఇలాంటి వాళ్ళ ఆప్యాయతకూ కోపానికీ అద్దే దూరం వుండదు. ఒకదానికొకటి ఒరుసుకుంటూ పక్క పక్కనే వుంటాయి.

"వద్దండీ ప్లీజ్!" అన్నాను.

"అయితే నేనూ తాగను!" అన్నది చిన్న పిల్లలా మంగమూతి పెడుతూ.

ఆ పరపం భరించలేక గ్లాసు అందుకున్నాను. రెండు గుటకలు వేసి గ్లాసు టీ కుర్రాడికి అందించాను. "కలెక్టరుగారి భార్య ఈ టీ తాగడం ఏమిటి?" అనాలనిపించింది.

"మనదేశ ప్రజలకు ఫుడ్ వేల్యూ తెలియదు."

నేను గతుక్కుమన్నాను.

"నేను ఈ విషయంమీద చాలా చాలా ఆలోచించాను. ఉపన్యాసాలు ఇచ్చాను, మనవాళ్ళు ఎందుకూ పనికిరానివాళ్ళు. ఒక్కపనీ సరిగా చెయ్యలేరు మనదేశం బాగుపడమంటే ఎలా బాగుపడుతుంది? వాలాంటి వాళ్ళకు కంఠశోష మాత్రమే మిగులుతుంది. ఇంగ్లీషువాడు వుండగా దేశం ఎట్లావుండేది? ఈ నిరుద్యోగ సమస్యా, ఆకలి బాధలూ ఆ రోజుల్లో ఎప్పుడైనా విన్నామా? ప్రతి వాడూ వళ్లొంచి పని చేసేవాడు. నల్లవాడు చెబితే నల్లవాడు వింటాడా? తెల్లవాడి పద్ధతేవేరు. ఆ రోజుల్లో నల్లబజారు వుందా, నల్ల కరెన్సీ వుందా? అహ! నాకు తెలియక అడుగుతాను. ఆ విషయాలు ఎప్పుడైనా అనుకోవడం విన్నావా? ఆ రోజుల్లో కలెక్టర్లను ఐ. సి. ఎస్. పట్టుకుందని విన్నామా? ఆఫీసరుగా పని చెయ్యాలంటే తెల్లవాడికిందే పనిచెయ్యాలి. ఆ రోజుల్లో, నేను చదువుకొనే రోజుల్లో గెజిటెడ్ ఆఫీసరు సంతకం కావాలంటే ఎంత కష్టపడాల్సి వచ్చేది? ఇవ్వాళ ప్రతి అడ్డమైన వాడూ ఒక గెజిటెడ్ ఆఫీసర్." అనర్గళంగా మాట్లాడుతోంది. నేను వింటూ, ఆమె కళ్ళలో కదలాడే కసిని చూస్తున్నాను.




"మిసెస్ కైలాసంగారూ! మీరు కూడా కొంతకాలం గెజిటెడ్ ఆఫీసరుగా పనిచేశారనుకుంటాను."

ఆమె ముఖం ఒక్కసారిగా "హండ్రెడ్ వాట్సు బల్బు"లా వెలిగింది. "చేశాను. మా డైరెక్టరు నేను లేకుండా ఒక్క పనీ చెయ్యలేకపోయేది. ఎక్కడికి వెళ్ళాలన్నా నేను కూడా వుండాల్సిందే. ఏపని చెయ్యాలన్నా మిసెస్ కైలాసం.... ఎవరితో మాట్లాడాలన్నా—మిసెస్ కైలాసం—మినిష్టర్ దగ్గరకు వెళ్ళాలంటే మిసెస్ కైలాసం—నా పేరు మా డైరెక్టర్ నోట్లో ప్రతి నిమిషం నానుతూ వుండేదంటే నమ్ము."

"అవునట, ఆవిడ ఒట్టి అప్పలమ్మగా? రాజకీయ పక్షుల రెక్కల నీడలో ఆ కుర్చీ దొరికిందటగా? కుర్చీ మీద రెండు కాళ్ళూ పెట్టుకొని, తనకిష్టమైన వాళ్లను, ముఖ్యంగా మగవాళ్లను చుట్టూ చేర్చుకొని, పళ్ళు బిరుక్కుంటూ, అప్పలమ్మ కబుర్లు చెప్పేదటగా?" అన్నాను ఉద్రేకంగా జానకిని ఆవిడ పెట్టిన బాధలు గుర్తు చేసుకుంటూ.

మిసెస్ కైలాసం ఓ క్షణం ఆశ్చర్యంగా నా ముఖంలోకి చూసింది.

"నీకెవరో గిట్టనివాళ్ళుచెప్పి వుంటారు. మెకు నేనంటే మహా అభిమానం. ఆమె తర్వాత ఒక మగ ఆఫీసరు వచ్చాడు. నా శక్తిసామర్థ్యాలను అర్థం చేసుకోలేని మూర్ఖుడు. అయినా మగవాడి దగ్గర పని చెయ్యటం ఏమిటని రాజీనామా యిచ్చేశాను. పైగా యింత అవినీతి ప్రబలిపోయిన గవర్నమెంటులో నాలాంటి వాళ్ళు వుండలేరు. పైగా మావారిది ఒకటే గొడవ రిజైన్ చెయ్యమని! అందుకే చేశాను." అన్నది గతాన్ని జ్ఞాపకం చేసుకుంటూ,

"సారీ మిసెస్ కైలాసం, నేను మరోలా విన్నాను. మీకు రివర్షన్ వచ్చిందటగా? ఎన్. జి. గా చస్తే పని చెయ్యనని రాజీనామా ఇచ్చారట. అయినా మీకు ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం ఏముందిలెండి? అంత పెద్ద కుటుంబంలో పుట్టి అసలు సర్వీస్‌లో ఎందుకు చేరారో నాకు అర్థం కావడం లేదు." అన్నాను.

మిసెస్ కైలాసం ముఖంమీద అజ్ఞాత హస్తం ఏదో గట్టిగా కొట్టినట్టు, కళ్ళలో లోతుగా బాధ కన్పించింది.

"ఎవరు చెప్పారు? ఆ జానకేనా?" విసురుగా అడిగింది.

"జానకి ఎవరూ?" అన్నాను తెలియనట్టు నటిస్తూ.

"ఆవిడే. నేను రాజీనామా ఇచ్చాక నా ఉద్యోగంలోకి వచ్చిందిలే, మహా తలపొగరు" కోపంతో పెదవులు వణికాయి.

"ఆమెను మీ ప్లేసులో గెజిటెడ్ చేసి మిమ్మల్ని రివర్ట్ చేశాకనే రాజీనామా ఇచ్చారని విన్నాను. అయినా ఈ ముష్టి ఉద్యోగం మీ కెందుకండీ? మీకు తగిన ఫీల్డు రాజకీయాలే అనిపిస్తోంది" అన్నాను.

ఆమె నాకేసి చూసింది ప్రశంసా పూర్వకంగా. చివరకు ఆమె యోగ్యతను గుర్తించగలిగిన నా తెలివితేటల్ని మెచ్చుకున్నట్టు చిద్విలాసంగా నవ్వింది.

"అవును అమ్మాయ్! అందరు అలాగే అంటారు. నాకూ అలాగే అని స్తుంది. ఈ రాజకీయ నాయకుల్లో బొత్తిగా నిజాయితీ ఉండడం లేదు. దేశాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారు. చూస్తూ వుంటే నా రక్తం వుడికి పోతుంది. నా లాంటివాళ్ళు కొందరైనా రాజకీయాల్లో వుంటే కాని దేశం బాగుపడదని తెలుసు. కాని మావారు గవర్నమెంటులో టాప్ అఫిషియల్ కావడంవల్ల ఏమీ చెయ్యా కుండా వున్నాను. కొంతమంది నా కులూ, రచయితలూ, విప్లవం పేరుతో యువతరాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారు. మన పవిత్ర భారతదేశంలో హింసకు స్థానం లేదు. అహింసతోనే ఇంగ్లీషు వాణ్ణి ఎదుర్కొన్నాము. నల్లవాడిని ఎదుర్కోవడానికి హింస కావాలా? గాంధీ సిద్ధాంతాలు నాకు ఉగ్గు పాలతోనే వంటబట్టాయి. అప్పుడు నాకు ఐదేళ్ళుంటాయి. ఒకసారి నన్ను నాన్నగారు వార్ధా తీసుకెళ్ళారు. బాపూజీ నన్ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, వళ్ళో కూర్చోపెట్టుకొని తల దువ్వారు, నేను చాలా చాలా గొప్పదాన్ని అవుతానని ఆనాడే గాంధీజీ చెప్పారు. నేను ఇంటి దగ్గర ఖద్దరు తప్ప కట్టను. కర్చీపు కూడా ఖద్దరే వాడ్తాను. బయటికి వస్తున్నప్పుడు, ఆఫీసరు భార్యగా ఇష్టం లేకపోయినా ఈ వేషం వెయ్యక తప్పదు" అంటూ కొంచెం ముందుకు వంగి చిన్నగా రహస్యం చెబుతున్నట్టు అన్నది. "మా నియోజక వర్గంలోని పెద్ద అందరూ పోయిన ఎలెక్షన్స్‌లో నన్ను నిలబడి తీరాలన్నారు. మిసెస్ కైలాసం లాంటివారు పాలక వర్గంలో ఒక్కరు వున్నా చాలన్నారు. చేసేదిలేక, మా వారి ఉద్యోగాన్ని కూడా లక్ష్యపెట్టకుండా ఆ మాత్రం త్యాగం చెయ్యడానికి ఒప్పుకున్నాను."

"అవును. మీరు ఎలెక్షన్స్‌లో నిల్చుని ఓడిపోయారని విన్నాను."

"అవును! ఐదు ఓట్లలో పోయింది" అన్నది ముఖం మాడ్చుకుంటూ.

"అదేమిటండీ డిపాజిట్ కూడా గల్లంతయిందని చదివాను పేపర్లో. మూడెకరాల సుక్షేత్రంలాంటి మాగాణి పోగా, పాపం బట్టల షాపులో ఖాతా మిగిలిపోయిందని కూడా విన్నాను" అన్నాను కొంటెగా చూస్తూ.

మిసెస్ కైలాసం ముఖం ముడుచుకుపోయి, అసలే చిన్నగా వున్న ముఖం


దీపావళి మీ ఇళ్ళల్లో జ్యోతులు వెలిగించాలని

ఆశిస్తున్న

(స్థాపితం : 1957)

రవి కళాశాల

బ్రాడీపేట - గుంటూరు-2


దేశంలో ఎన్నో ఇళ్ళల్లో ఆశాజ్యోతులు వెలిగించిన సంస్థ.

Phone : 20917
21192
21545

C. V. N. ధన్ M. A.




KMS-27/PREM ASSOCIATES/TEL




చింతాకంత అయింది. ఆ ముఖం చూస్తూంటే జాలి వేసింది.

"వేస్తారు వేస్తారు-ఎందుకు వెయ్యరూ? పేపర్ల వాళ్ళకు కావాల్సింది అవాకులూ చవాకులేగా? మన ప్రజలు మూర్ఖులు. మంద, గొర్రెల మంద. మాబ్. వాళ్ళకు ఓటు విలువ తెలిస్తేనా? ఎవరికి ఓటు ఇవ్వాలో మన మందకు తెలిస్తే, మన దేశం ఏనాడో బాగుపడేది" కోపంగా అని వెనక్కు వాలి కళ్ళు మూసుకుంది, "ఇక నాతో మాట్లాడకు!" అన్నట్టు వుంది ఆమె ధోరణి.

నేను ఆమెనే చూస్తున్నాను.

అకస్మాత్తుగా కళ్ళు తెరిచి ముందుకు వంగి నా ముఖంలోకి ఓ క్షణం పరీక్షగా చూసింది.

"చూడమ్మాయ్! మనలో మాట!" రహస్యం చెబుతున్నట్టు ముందుకు వంగి గొంతు తగ్గించింది. నాకు అలా మాట్లాడే వాళ్ళంటే మహా చిరాకు. నేను ముఖం చిట్లించాను. అదేమీ గమనించని ఆమె ప్రారంభించింది.

"అసలు నేను ఓడిపోవడానికి కారణం కులతత్త్వాలూ, ముఠా రాజకీయాలూను, ఆ నియోజక వర్గంలో మన 'బి' లకు అసలు స్థానమేలేదు. 'కె'ల డామినేషన్ ఎక్కువ. వాళ్ళకు ఎదిర్చి నిలబడగల కులం ఆ నియోజక వర్గంలో 'యన్' ఒక్కటే, వాళ్ళిద్దరికీ పడకపోతే మన 'బి'లను రెండు వర్గాల వాళ్ళూ సపోర్టు చేస్తారు."

ఈ 'బి' 'కె' యన్'లు ఏమిటో అర్థం కాక నేను తెల్లముఖం వేసి, వెర్రి చూపులు చూస్తూ కూర్చుండిపోయాను. ఆమె తన ధోరణిలో చెప్పుకు పోతోంది.

"ఈ 'యస్'లకు అసలు బుర్రే వుండదు. వట్టిమంద, ఈ 'కె'లు యన్'లు వాళ్ళను బెదిరించీ. లంచాలు పెట్టీ ఓట్లు పట్టేస్తారు. మన 'బి' లకు వున్నదల్లా బుర్రే? తెలివి తేటలే మనకు ఆస్తి. మనకు ఓట్లు ఎవరిస్తారు చెప్పు? అందుకే ఈ దేశం ఇట్లావుంది" అని నా ముఖంలోకి సంతృప్తిగా చూసింది.

ఓ ఐదు నిముషాలు ఆలోచిస్తే గాని ఆమె కోడ్‌వర్డ్స్‌కు అర్థం తెలిసింది కాదు. తెలిశాక మరీ వళ్ళు మండిపోయింది. 'బి' లంటే బ్రాహ్మలనీ 'కె' లంటే కమ్మవారనీ, 'యన్'అంటే నాయుళ్ళనీ, 'యస్' అంటే షెడ్యూల్‌కులాల వారనీ అర్థం చేసుకున్నాను.

"సారీ! మిసెస్ కైలాసం! మీరనుకున్నట్టు నేను మీ 'బి'నికాదు." అన్నాను నొక్కుతూ.

ఆమె ఉలిక్కి పడి నా ముఖంలోకి చూసింది. "ఇంతసేపూ నిన్ను 'బి' అనే అనుకున్నానే! మరి ఏం కులం? అన్నది. 'బి'కాదని ముందే తెలిస్తే అసలు నీతో ఇంతసేపూ మాట్లాడకనేపోదును అన్నట్టు వుంది ఆమె ధోరణి.

"మానవ కులం!" అన్నాను గంభీరంగా ముఖం పెట్టి.

ఓ క్షణం దెబ్బతిన్న దానిలా అయిపోయింది. వెనక్కు వాలి కళ్ళు మూసుకుంది,

నాకూ నిద్ర ముంచుకొచ్చింది. వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాను.

ఒక్కసారిగా వెనక్కూ ముందుకూ ఊగి బండి ఆగింది. నేను కళ్ళు తెరిచాను. అది వరంగల్ స్టేషన్. అప్పటికే మిసెస్ కైలాసం లేచి తల కిటికీలోకి పెట్టి ప్లాట్‌ఫారం వెపు చూస్తోంది.

నీరుకావి ధోవతీ, షర్టూ, ఉత్తరీయంలో ప్లాట్ ఫారం మీద పచార్లు చేస్తూన్న ఓ నడివయస్సు మనిషి మిసెస్ కైలాసాన్ని చూసి, గుర్తుపట్టినట్టు చిరునవ్వుతో దగ్గిరకు వచ్చాడు.

"బాగున్నావా? హైదరాబాద్‌కేనా?"

"అవును." అంది భయం భయంగా చూస్తూ,

"కైలాసం ఇప్పుడు ఢిల్లీ రూట్‌లో వున్నట్టు చెప్పాడు. గట్టివాడే. మొన్న రైల్లో కలిశాడు. టికెట్ అడిగాడు. టికెట్ చూశాకగానీ మంచీ చెడూ మాట్లాడలేదు." అన్నాడు ఆ పెద్దమనిషి.

నేను మిసెస్ కైలాసం ముఖంలోకి చూశాను చిరునవ్వుతో. ఆమె ముఖం పాలిపోయివుంది. అకస్మాత్తుగా ఆత్మీయుల మరణవార్త విన్న వ్యక్తి ముఖంలా వుంది ఆమె ముఖం.

రైలు కూత వేసింది. ఆ పెద్ద మనిషి వెళ్ళిపోయాడు. మిసెస్ కైలాసం చివుక్కున లేచి సూట్‌కేసు తీసుకుని డోర్ వైపు నడిచింది.

అదేమిటండీ? ఇక్కడ దిగుతున్నారేం? మీ కలెక్టర్‌గారు కారు తెచ్చారా?"

"అమె వినిపించుకోకుండా చరచరా వెళ్ళిపోయింది. నేను ఆమె వెళ్ళిన వైపే చూస్తూ ఎంతసేపు వుండిపోయానో నాకే తెలియదు

*